ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—73137
Office: Three Lines—73126

Regd. No. H/SD-6 ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ప్రదర్శన—అమ్మకం
(ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు)
అబిడ్స్ రోడ్, వస్త్రపురి పేవుల్ గ్రౌండ్ లేక్ వ్యూ హౌస్ (గ్రామర్ స్కూలు ఎదుట, హైదరాబాదు వద్ద ప్రముఖ కాంచీపురం, సంగనేరు పిల్లి, రసిపిండ్లు పిరియడ్ మరియు పెక్కు రకాలు అమ్మకానికి. ఒక వర్ష్యాయం విచ్చేయండి.
నిర్వహణ:
శ్రీ రాధా సిల్క్ శారీస్

నూటింగులు, షర్టింగులు,
చీరలు
అంతా డ్రెస్సుల అవసరాలకు మ విచ్చేయండి
ఛోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
అబిడ్స్ పోస్ట్ ఆఫీసు ఎదుట, పబ్లిక్ గార్డెన్ హైదరాబాద్
ఫోన్ 41482
సాధన ప్రత్యేక షోరూమ్
ఇక్కడ ఎల్ ప్రైస్ ఫిక్సిడ్, కాంతి

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

113246

సంపుటి : 14 సంచిక 331 • సికింద్రాబాద్ 7—9—1974 శనివారం • 4 పేజీలు : 18 పైసలు

రైలు, బస్సు ఢీకొని 11 మంది మృతి: 12 మందికి గాయాలు

ఆర్.టి.సి. చరిత్రలో దారుణ సంఘటన

చైర్మన్ పి. నర్సింగరావు సంతాప ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (పి.టి.ఐ)

గుంటూరు జిల్లాలో నరసరావుపేట సమీపంలో లెవెల్ క్రాసింగ్ వద్ద నేడు ఉదయం తల్లి వారికి పూర్వం ఇద్దరు ఆర్.టి.సి బస్సు ఢీకొనగా 11 మంది మరణించారు. మరి 12 మంది గాయపడ్డారు.

మృతులలో ఆరుగురు ప్రమాదం జరిగిన సమయంలో అక్కడికక్కడే మరణించారు. మిగతా ఇద్దరు ఆస్పత్రిలో చేరారు. మరణించిన వారిలో ఇద్దరు ఎస్.టి.సి. ఉద్యోగులు. మిగతా వారు ప్రయాణికులు. గాయపడిన వారిలో ఇద్దరు ఆర్.టి.సి. కండక్టర్లు. మిగతా వారు ప్రయాణికులు. వీరిలో ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు. గాయపడిన వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

ఈ ప్రమాదం సుమారు 10 గంటల ప్రాంతంలో జరిగింది. ఆర్.టి.సి. బస్సు గుంటూరు నుండి దొనకొండ నుండి మార్కాపురం వెళ్లి తిరిగి వస్తోంది. ఆ బస్సు నరసరావుపేట రైల్వే స్టేషన్ దగ్గర రైలు పట్టాలు దాటుతోంది. ఆ సమయంలో ఒంగోలు నుండి గుంటూరు వెళ్లే పాసింజర్ రైలు వచ్చింది. రైలు ఢీకొట్టడం వల్ల బస్సు పూర్తిగా నుజ్జు నుజ్జయింది. ఇంజిన్ పట్టాల పక్కన పడిపోయింది. బస్సు ఇంజిన్ కిందకు చొచ్చుకుపోయింది. ఇంజిన్ కిందనే బస్సు ఇరుక్కుపోయింది. ఇంజిన్ కిందనే మృతదేహాలు ఇరుక్కుపోయాయి

పంచాంగం

శనివారం — సెప్టెంబర్ 7

వ్యక్తిప్రతి చాంద్రమాన ఆనందనామ సంవత్సర ఆశ్వీజ బహుళ పక్ష పంచమి ఉదయం గం 6.40 నిముల వరకు ఉండి తరువాత షష్ఠి. తరువాత సాయంత్రం గం 8.6 నిముల వరకు తర్వాత కృష్ణపక్షం లేదు

దినమంతయు సర్వ సాధారణముగా అశుభము.

ఉదయం ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, సెక్యులేషన్లకూ, గృహ నిర్మాణ యందు మార్పులకూ శుభము కాదు

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార వృద్ధి మరియు ఉద్యోగములకు బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్థిరములు, షేర్లు ధర తగ్గును నూనెలు మాసెగింజలు, పత్తి, జనపనార యధాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

శనివారం, సెప్టెంబర్ 7

భుట్టోగారి బెదిరింపు

అనుక్షణం రంగులు మార్చే పాకిస్తాన్ ప్రధాని శ్రీభుట్టోగారు భారతదేశానికి తాజాగా ఇంకో సారి ఒక వార్తాదానం చేసారు:- ఇండియాతో ఇంకోసారిసాయుధ సంఘర్షణకు దిగే అవకాశంలేక పోలేదన్నారు:- ఈసారి ఆయన తో పాక్ ప్రెసిడెంట్ కూడా భౌతికలిపి బెదిరింపు పగల్భాలు పలకడం అదొక విశేషం:- నిన్న శుక్రవారంనాడు పాకిస్తాన్‌లో భుట్టోగారు ఒక 'సంస్మరణ దినం' జరిపించారు:- 1965 భారత పాకిస్తాన్‌యుద్ధసంస్మరణ దినం అది:- ఆ సందర్భాన్ని పురస్కరించుకొని తమ దేశ ప్రజలకు పాక్ ప్రెసిడెంటు, ప్రధాని తమ అమూల్య సందేశాల నందించారు:- పాకిస్తాన్ స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి పాక్ ప్రజల వజ్రసంకల్పానికి చిహ్నంగా నిన్నటి సంస్మరణ దినాన్ని భావించాలని ప్రజల నుద్బోధించారు:- జాతీయ సమైక్యతస్వాతంత్ర్యవాటిసంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరగాలని ఆదేశించారు:- శుభం:- పాకిస్తాన్ స్వాతంత్ర్యము, ప్రాదేశిక సమగ్రత కలకాలం వర్ధిల్లాలనే భారతదేశం ఆకాంక్షిస్తున్నది:- ఎంచేతంటే పొరుగునే ఉన్న దేశంలో రాజకీయ సుస్థిరత, కొరవడి, అదినీరసించి, అస్తవ్యస్తంగా ఉంటే, ఒక రకంగా, అదిమనకే ఇబ్బంది:- ప్రజాస్వామ్యమార్గంలోపాకిస్తాన్ నడిచి, రాజకీయ సుస్థిరత కాపాడుకుని, ఆర్థిక ప్రగతి సాధించుకుంటే మనకూ సంతోషం:- అలాంటి దేశాలు సాధారణంగా దుస్సాహసాలకు పూనుకోవు:- భారతఉపఖండంలో సుస్థిరశాంతికి ప్రజాస్వామ్య పాకిస్తాన్ ఎంతోఅవసరం:- లేకపోతే శాంతికి హామీఅంటూ ఉండదు - దురదృష్ట వశాత్తు పాక్ పరిపాలకులు తమ స్వగృహం సంగతి చూసుకోకుండా, ఇండియాపట్ల ద్వేషాన్ని ఒక పాలసీగా ఆరాధిస్తున్నారు నిన్నటి తన సందేశంలో పాక్ ప్రెసిడెంట్ శ్రీ ఫజల్ ఇలాహి చౌదరి వింతమన స్తత్వాన్ని ప్రదర్శించారు:- "ఇరుగుపొరుగు రాజ్యాలతో శాంతియుత సంబంధాలు నెలకొల్పుకోవడానికిమనం ఎంత ప్రయత్నిస్తున్నప్పటికి, భారత దేశంతో మరో సారి సాయుధ సంఘర్షణకు దిగే అవకాశం లేకపోలేదు" అన్నారాయన:- అసత్య ప్రచారపు రాజకీయ బాణా ఉపదంలో భుట్టోను మించిపోవాలని పాక్ ప్రెసిడెంట్ ఉబలాట పడుతున్నట్టుంది:- పొరుగుదేశంతో సఖ్యమూ, శాంతికావాలనుకునే వాళ్ళు సిమ్లా ఢిల్లీ ఒప్పందాలను పూర్తిగా అమలుపరచి, శాశ్వత సమస్యలను సద్భావంతో పరిష్కరించడానికి ఎందుకు నిరాకరిస్తున్నట్లు భారత-పాక్ చర్చలను తిరిగి ప్రారంభించడానికి భుట్టోగారు ఎప్పటికప్పుడు ఏవో సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు:- మడియకొకమాట:- ఎక్కడికక్కడ వంచనా శిల్పం:- భారతదేశం జరిపిన అణుపాటవ పరీక్షను ముందు పెద్దసాకుగా చెప్పి భారీ ప్రచారం చేసారు:- ఆ తరువాత భారతదేశం ఇచ్చినే హామీలు తన సందేహాలను నివృత్తిచేసాయన్నారు:- చర్చలు తిరిగిప్రారంభించడానికిసిద్ధంగా ఉన్నామన్నారు:- ఇంతలోనే మళ్ళీ దుర్భాషలు మొదలు పెట్టారు:- నిన్నటి తన సందేశంలో పాక్ మిలిటరీ దళాల అజేయ శక్తి గురించి ప్రస్తావిస్తూ "ఇదివరకెన్నడూలేనంతటి మిలిటరీ పాటవశక్తిని మళ్ళీ మనంసంపాదించాం" అన్నారు:- అందులోని ధ్వని గమనించదగ్గది:- 1971 యుద్ధంలో వచ్చిన నష్టాలను భర్తీచేసుకొని భారీఎత్తున మళ్ళీ ఆయుధాలు సేకరించారన్నమాట:- ఆ విషయం మన మిలిటరీ నిపుణులకు పూర్తిగా తెలిసింది:- సంహద్దుల కవతల పాక్ సైన్యాలు మోహరించాయని సైతం తెలుసును:- అందుకే మన రక్షణ దళాలు సర్వసన్నద్ధంగాను అప్రమత్తంగాను ఉన్నాయని మన రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌గారు ఇటీవల ప్రకటించారు.

భుట్టోగారు అంతటితో ఆగలేదు:- పాకిస్తాన్‌కు రాబోయే ప్రమాదాల స్వరూప స్వభావాలు మారిపోయాయన్నారు:- పాకిస్తాన్‌కు ప్రమాదాలంటూ ఏమైనా ఉంటే అవి దాని అంతరంగిక రాజకీయ పరిస్థితులలోనే ఉన్నాయికాని బయటనుండి ఎటువంటి ప్రమాదాలూ లేవు:- దాని ప్రాదేశిక సమగ్రతకుహాని కలిగించాలనే ఆలోచన దాని ఇరుగు పొరుగు రాజ్యాలు వేటికీలేదు:- పాకిస్తాన్‌నియంతలే ఇప్పటికి నాలుగుసార్లు భారత దేశంమీద దాడిచేసారు:- భుట్టోగారు ప్రస్తుతం అఫ్గనిస్తాన్‌తో కయ్యానికికాలుదువ్వుతున్నారు:- పాకిస్తాన్ వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని పక్తూన్లు తిరుగుబాటు చేస్తున్నారు:- బలూచిస్తాన్‌లో కూడా సంక్షోభం ప్రారంభమైంది:- అక్కడి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను మన్నించడానికి బదులు భుట్టోగారు దారుణమైన దమనకాండకు తలపడి అక్కడి ఉద్యమాన్ని అణచివేయడానికి, విమానాలనుండి బాంబుల వర్షం కురిపించి, గ్రామాలకుగ్రామాలే ధ్వంసం చేస్తున్నారు:- పాక్ రాజకీయ వ్యవస్థను మొదటి నుండి పట్టిపీడిస్తున్న మూఢాధ్యంమిలిటరీనియంతృత్వం:- బనా చరిత్ర నుండి గుణపాఠం నేర్చుకుని దేశంలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలనే ఉద్దేశం భుట్టోగారికిలేదు:- అందువల్లనే రాష్ట్రంలోని తిరుగుబాటులను సంక్షోభాలను ఎదుర్కొనలేక సతమతమౌతూ, తన అధికారాన్ని నిలబెట్టుకొనలేక పోతున్నారు:- దేశంలో నెలకొని ఉన్న సమస్యలు ఎదురయ్యే సరికి ప్రజల దృష్టి మళ్ళించడానికి ఇండియాఅనే 'బూచి'ని చూపించి, దుస్సాహసాలకు దిగడం పాక్ నియంతలకు పరిపాటి:- భుట్టోగారు ఇకనైనా చరిత్రను చదివి గుణపాఠం నేర్చుకుని, దేశీయ సమస్యలపట్ల శ్రద్ధ తీసుకుని, దేశంలో శాంతియుత సత్సంబంధాలనే కోరుకుంటున్నది:- దానితోపాటు ఎటువంటి అవాంతరాలనైనాసరే ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నది.

ఎయిడెడ్ పాఠశాలల అధ్యాపకులకు ఇంటిఅద్దె అలవెన్సు

ప్రస్తుత విద్యా సంవత్సరంనుండి ప్రభుత్వం మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6

పభుత్వపాఠశాలలలోని అధ్యాపకులకు వలె ఎయిడెడ్ పాఠశాల అధ్యాపకులకు కూడా ఇంటిఅద్దె అలవెన్సు మంజూరుచేయ కల్పించడానికి రాష్ట్ర పభుత్వం నేడు నిర్ణయించింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుండి వీరికి ఇంటిఅద్దె అలవెన్సునుఇస్తారు.

నేడు మంత్రిమండలి సమావేశానంతరం ముఖ్యమంత్రి వెంగళరావు పత్రికా ప్రతినిధులకు ఈ సమాచారాన్ని తెలిపారు ఈ అలవెన్సును ఇవ్వడంవల్ల ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యానికి అదనంగా అయ్యే ఖర్చును ప్రభుత్వంవల్లే ఆర్థిక సంవత్సరంలో ఇస్తుందని అయన వివరించారు.

ఈ సంవత్సరం ఆగస్టు ఆఖరువరకే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని వారి ప్రతినిధివర్గానికి హామీఇచ్చారా అని ఒక విలేకరి ప్రశ్నించగా. అట్టిహామీలను ఇవ్వలేదని ముఖ్యమంత్రి తెలిపారు

ఆంధ్ర ప్రదేశ్ భాగీరథ పరిశ్రమల లోడ్డుకు సిబ్బంది వేతనాలను కిరువు

అక్రమ వ్యాపారం నిరోధానికై కృషి

వరంగల్ యువకులకు హయగ్రీవాచార్య ఉద్బోధ

వరంగల్, సెప్టెంబర్ 6

సమాజంలోని కుళ్ళును బాక్ మార్కెట్ అక్రమ నిల్వలు, కల్తీ వంటి అక్రమాలనూ నిర్మూలించడానికై దీక్షతో కృషిచేయాలని పదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి హయగ్రీవాచార్య యువకులను ఉద్బోధించారు

యువకులు శరీరదార్ఢ్యం మనోదార్ఢ్యం ఈ రెండిటినీ పెంపొందించుకోవాలనీ, సంఘ సంస్కరణోద్యమాలకు ఇవిరెండూ అవసరమని శ్రీ హయగ్రీవాచార్య మంగళవారంనాడు ఇక్కడ నేతాజీ వ్యాయామశాలను పారంభిస్తూ వివరించారు.

నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ అబ్దుల్ ఖాదర్ ఈ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రమపడి వ్యాయామంచేసి శరీర దార్ఢ్యాన్ని పెంపొందించుకోవాలని యువకులు నుద్బోధించారు కాంగ్రెస్ నాయకులు శ్రీ కుందూరు నాగభూషణరావు, గొడసంఘ నాయకుడు శ్రీ మాదర్ల జగన్నాథం సుప్రసిద్ధ న్యాయవాదుడు శ్రీ తేనె బలరామ్ విద్యార్థినాయకుడు శ్రీ టి దుర్గాదాస్ ప్రసంగించారు

నూతనంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ అబ్దుల్ ఖాదర్‌ను ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ హయగ్రీవాచార్యను అంతకు ముందు ఊరేగింపుతో సభా స్థలానికి తీసుకొని వచ్చారు.

ప్రమాదం వివరాలు

(15 పేజీ తరువాయి)

జిల్లాకు చెందినవారే ఉన్నారు

లెవెల్ క్రాసింగ్‌వద్ద గేట్‌కీపర్ పక్కన రైల్వే స్టేషన్ నుండి రెండుసార్లు రాలు రాకనుగురించి వర్తమానం వచ్చినప్పటికి గేటు మూయలేదనీ, రైలు ఇంజన్ డ్రైవర్ కూడా ఇంజన్ గేటువద్దకు సమీపిస్తున్న సమయంలో సెర్చిలైటు వెయ్యలేదనీ, బస్సు వెనుకభాగాన్ని రైలు ఇంజన్ ఢీకొన్నదనీ అంటు లోపల 40 మంది ప్రయాణీకులు ఉన్నారని తనకు సమాచారం అందినదని ఆర్. డి. సి జనరల్ మేనేజరు శ్రీ అజిత్ సింగ్ పి టి ఐ. వార్తా సంస్థకు తెలియజేశారు ఈ ప్రమాదంలో మృతులైన వారి కుటుంబాలకూ గాయపడినవారికి శ్రీ అజిత్ సింగ్ తమ హృదయ పూర్వక సానుభూతిని తెలియజేశారు

రవాణా మంత్రి సంతాపం

ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందడం చాలా మంది గాయపడడంపట్ల రవాణామంత్రి శ్రీ కె. చొక్కారావు సంతాపాన్ని ప్రకటిస్తూ రెండవసున్నసమయంలో లెవెల్ క్రాసింగ్ గేటుతెరవి ఉండడం ఈ ప్రమాదానికి కారణమైందని అన్నారు.

మృతుల కుటుంబాలకూ గాయపడినవారికి ఆయన తన సానుభూతిని తెలియజేస్తూ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్నీ, గాయపడినవారికి వైద్య సదుపాయాన్ని కల్గించవలసిందిగా ఆర్.టి.సి. అధికారులకు ఆదేశాలు పంపినట్లు తెలియజేశారు.

పహింపడం ప్రారంభిస్తే,తనకూ మంచిది, తనదేశానికి మంచిది:- పాకిస్తాన్‌తో భారతదేశం శాంతియుత సత్సంబంధాలనే కోరుకుంటున్నది:- దానితోపాటు ఎటువంటి

పరిస్థితులనైనాసరే ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నది.

రాయలసీమలో పరిశ్రమల స్థాపనకు స్థానికుల ఉత్సుకత

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (పి టి ఐ)

రాయలసీమ పాంతంలో లఘు పరిశ్రమల అభివృద్ధికి ఈ పాంతంలోని సమాజ సంపద సద్వినియోగానికి ఈ పాంతపారిశ్రామికులు కోటి రూపాయల పెట్టుబడిని సమకూర్చగలరని రాయలసీమ పశ్చాత్కారివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ కె. బి నర్సిప్ప నిన్న తెలిపారు

ఇందుకు సంబంధించిన తీర్మానాభివృద్ధి కార్యక్రమానికి ఈనెల 9వ తేదీనాడు కర్నూలులో కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయి ప్రారంభోత్సవం జరుపుతారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు కేంద్ర ఉపమంత్రి శ్రీ అజా రీకూడా పాల్గొంటారు అదేరోజున రాయలసీమలో సమాజ సంపదపై ఒక గోష్ఠి కూడా జరుగుతుంది.

19 నుండి తిరుపతి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6

శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి 28 దాకా తిరుపతిలో అతివైభవంగా జరుగుతాయి

ఈ బ్రహ్మోత్సవాలకు హాజరు వెళ్ళే యాత్రికులందరు విరిగా కలరా నిరోధక ఇంజక్షనుల టీకాలను వేయించుకుని ఆరోగ్యశాఖ అధికారుల నుండి స్వస్థి కేటను కూడా తీసుకొని వెళ్ళాలనిఆరోగ్యశాఖ డైరెక్టరు తెలియచేస్తున్నారు.

వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలబహిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 6

'ఉపాధ్యాయ దినోత్సవం' సందర్భంగా ఏర్పాటయిన అధికార కార్యక్రమాలను బహిష్కరిస్తూ, రాష్ట్రంలోని ఉపాధ్యాయులు నిన్న 'నిరసన దినం' పాటించారు.

వివిధ జిల్లాలలో నల్లబ్యాడ్జీలు ధరించిన ఉపాధ్యాయులు అధికార కార్యక్రమాలన్నింటినీ బాయికాట్ చేసినటు సమాచారం అందినదని రాష్ట్రోపాధ్యాయ సంఘం నేడిక్కడ పకటించినది

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు గైకొనాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయసంఘానికి చెందిన ప్రతినిధివర్గ మొకటి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును, విద్యామంత్రిని, విద్యాశాఖ కార్యదర్శిని, డైరెక్టర్‌ను కలుసుకొని వారికి మెమొరాండాలు అందజేసినది సంఘాధ్యక్షుడు శ్రీ వి శ్యామసుందరరావు ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు

రాష్ట్రోపాధ్యాయ సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం వెంకటరామిరెడ్డి, శ్రీ ఆర్ విశ్వాస్‌రెడ్డి శ్రీ వి నారాయణ, శ్రీ జి ఎస్ నరసింహారెడ్డితో కూడిన ప్రతినిధివర్గ మొకటి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు జిలాపిద్యాశాఖాధికారిని కలుసుకొని ఒక రకమైన విజ్ఞాపన పత్రాలను సమర్పించారు

ఉపాధ్యాయులను పూర్వ వేతనంపై ఇవ్వడం శీఘ్రతకు పంపాలని సిటీకంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వడం ఆదేశించాలని కోరుతూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం, నగరశాఖ ప్రతినిధివర్గం హైదరాబాద్ నగర విద్యాశాఖాధికారికి మెమొరాండం అందజేసినది నగరశాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ ముదిరాజ్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

రేపు సాయంత్రం రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంనుండి బయలుదేరే ఉద్యోగుల ఊరేగింపులో పాల్గొనవలసిందిగా తమ సభ్యులకు శ్రీ ముదిరాజ్ విజ్ఞప్తి చేసారు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కె పెంటయ్య అధ్యక్షతన నిజామాబాద్‌లో నిన్న సభ జరిగినది జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ జె హరినారాయణ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ రామస్వామి, పభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ గోపాలన్, న్యాయవాదులు శ్రీరాజేశ్వర్ శ్రీమనెమోహనరావు గిరిరాజ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు పభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి వి సుబ్బారావు పభృతులు పసంగించారు

వ్యాసరచనపోటీలలో గెలుపొందినవారికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కమల బహుమతి ప్రదానం చేసారు

మరి7 వేలమంది రైల్వే ఉద్యోగులకు మాఫీ

హైదరాబాదు, సెప్టెంబర్ 6 (పిటిఐ)

గత మే నెల సమ్మెలో పాల్గొన్న రైల్వే సిబ్బందికి సర్వీసులో ఏర్పడిన అంతరాయాన్ని మాఫీచేయడానికి సంబంధించిన నిబంధనలను మరికొంత సడలించినట్టు దక్షిణ మధ్యరైల్వే పకటించినది.

నిబంధనల సడలింపువల్ల మరి 7 వేల మంది ఉద్యోగులు ప్రయోజనం పొందుతారనీ వీరిలోకొందరు దక్షిణమధ్యరైల్వే లో సర్వీసు అంతరాయం మాఫీ అయిన సిబ్బంది సంఖ్య సుమారు 26 వేలకు పెరుగుతుందని ఆ పకటనలో తెలిపారు

సమ్మెకాలంలో బరఖాస్తు అయిన ఉద్యోగులలో మరి 80 మందిని పునర్నియమించారనీ, వీరిలోనూ ఇంతవరకు 800 మందిని తిరిగి నియమించారనీ కూడా ఆ పకటనలో తెలిపారు

రాజమల్లు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉద్యోగాలు లేకుండా ఖాళీగానైనా ఉండిపోతున్నారు గాని గ్రామప్రాంతాలకు వెళ్ళడానికి యిష్టపడడంలేదు ఇది ఎంతో విచారకరమైన విషయం అన్నారాయన.

నగరంలో ముషీరాబాద్‌లోని ఉచిత రోగ పరిశీలన, ప్రసూతి కేంద్రం వద్ద యువజన శిల నిర్మాణ సంస్థ పథమ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించి పసంగిస్తూ మంత్రి శ్రీ కె. రాజమల్లు పై విధంగా చెప్పారు

సాంఘిక సంక్షేమం, యువజన వ్యవహారాల మంత్రి శ్రీ భట్టం శ్రీ రామమూర్తి ఈ ఉత్సవాలను పారంభించారు.

ఉచిత రోగ పరిశీలన కేంద్రాల నిర్వహణకు తగు మార్గం నిదులు కేటాయించాలనే అభ్యర్థనను ప్రస్తావించి శ్రీ రాజమల్లు పసంగిస్తూ ఈ విషయాన్ని గురించి మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తితో చర్చిస్తానని అన్నారు

యువజన వ్యవహారాల శాఖనుండి తగు సహాయం లభింపజేస్తానని మంత్రి భట్టం శ్రీరామమూర్తి అన్నారు.

న్యాయమూర్తి, జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి ఈ సందర్భంగా వైద్య సమాచారంగల చిన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు

ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ డి. రామచంద్రరావు: శ్రీ ఎమ్ కృష్ణబాబు కూడా ఈ సభలో పసంగించారు.

అలంపురం కళాశాలకు 25 వేల విరాళం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 6

సానిక సూర్యలక్ష్మి బట్టల మిల్లు మేనేజింగ్ డైరక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ అగర్వాల్ అలంపూరం పభుత్వ జూనియర్ కళాశాలకు 25 వేల రూపాయల విరాళాన్ని ఇచ్చారు

అలంపూరంలో ఈ జూనియర్ కళాశాలకు విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఇటీవలనే ప్రారంభోత్సవం జరిపారు.

విద్యార్థి యువజన సంఘం ఉద్యమానికి సమర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 6

ఇంటర్మీడియెట్ బోరుకార్యదర్శి వైఖరి పట్ల నిరసనగా విద్యార్థి యువజన సంఘం తరగతులబహిష్కరణకుపిలుపునివ్వడాన్ని పోలీసు పార్టీ సికింద్రాబాద్ శాఖ కార్యదర్శి శ్రీ కె అబూబాకర్ సమర్థించారు.

కోర్కెల సాధనకై నగరంలో నేడు రాష్ట్ర ఉద్యోగుల ఊరేగింపు

హైదరాబాదు, సెప్టెంబర్ 6

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు నగరంలో రేపు భారీఎత్తున ఊరేగింపు జరుగుతుంది సాయంత్రం 5-15 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం నుండి బయలుదేరే ఈ ఊరేగింపు సుల్తాన్‌బజార్ కాకతీయవరకు సాగి అక్కడ బహిరంగ సభగా మారుతుంది

రూపాయికి కిలో బియ్యం అమ్మాలని, సరసమైన ధరలకు నిత్యావసరవస్తువులు సరఫరా చేయాలని, వేతనాల సమగ్ర సవరణకు పే కమిషనర్ అధికారాలను విస్తృతపరచాలని, ఈలోగా తాత్కాలిక సహాయం పకటించాలని, కేంద్ర రాష్ట్ర పభుత్వాల బడ్జెట్‌లలో ఇప్పుడున్న తేడా తొలగించాలని వేతనాల స్థంభన ఆరనెన్నును ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర సిబ్బంది రేపు ఈ ఊరేగింపు జరుపుతున్నారు

ఎన్. జి వో నాయకులు శ్రీయుతులు కె ఆర్ ఆమోన్, ఐ వి. రామకృష్ణారావు పభృతులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, విద్యా సంస్థలన్నింటినీ జాతీయం చేయాలని కూడా వీరు కోరుతున్నారు

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ ఎన్ జి వో ల సంఘం, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, లీడర్స్ యూనియన్, తెలంగాణా పయివేట్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం, ఆంధ్ర ప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్ల సమాఖ్య రాష్ట్ర వైద్య సిబ్బంది సంఘం, రాష్ట్ర పెన్ సిబ్బంది సంఘం, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జాలిగల తరగతి ఉద్యోగులసంఘం ఆంధ్ర ప్రదేశ్ ము న్సిపల్ సిబ్బంది సంఘం, రాష్ట్ర రహదారుల రోడ్లు భవనాలశాఖ సిబ్బంది సంఘం సభ్యులు రదితరులు ఈ ఊరేగింపులో పాల్గొంటారు

హాకీ పోటీలపై ప్రత్యక్ష వ్యాఖ్యానం

హైదరాబాద్, సెప్టెంబర్ 6

టి వి నెట్‌లో జరిగే హాకీ పోటీలపై ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఈ కింది వేళలలో ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తుంది

సెప్టెంబర్ 7: సాయంత్రం 5 గంటల 55 నిలనుండి రాత్రి 7 గంటల 15 నిల వరకు, భారత-శ్రీలంక జట్లమధ్య పోటీపై, సెప్టెంబర్ 8: సాయంత్రం 6 గంటల 25 నిలనుండి రాత్రి 7 గంల 45 నిల వరకు, భారత-జపాన్ జట్ల మధ్య పోటీపై, సెప్టెంబర్ 10. సాయంత్రం 5 గంటల 55 నిలనుండి రాత్రి 8 గంల 15 నిల వరకు, భారత-ఇరాన్ జట్ల మధ్య పోటీపై, సెప్టెంబర్ 12: సాయంత్రం 6 గంటల 25 నిలనుండి రాత్రి 7 గంల 45 నిల వరకు, భారత - మలేషియా జట్ల మధ్య పోటీపై వ్యాఖ్యానం ప్రసారం చేస్తుంది.

హైదరాబాద్-బి కేంద్రం నుండి ఈ కార్యక్రమాన్ని వినవచ్చును.

రేపు ఉర్దూహాల్‌లో బహుగుణ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (పిటిఐ)

అంజుమన్ తరక్కీ ఉర్దూసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8వ సాయంత్రం 7 గంటలకు ఇక్కడి ఉర్దూహాల్‌లో జరిగే ఉర్దూ భాషా భిమానుల సమావేశంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ ప్రసంగిస్తారు ఆయన అంతకు ముందుగా అంజుమన్ సంస్థ ఆధ్వర్యంలోని సంస్థలనూ ఉర్దూ పాయంకాలిన కళాశాలనూ సందర్శిస్తారు

పేద హరిజనులకు 100 రిక్షాల పంపిణీ

(1వ పేజీ తరువాయి)

అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

హరిజనాభ్యుదయకార్యక్రమాలు విజయవంతంగా జేర్చేందుకు మనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కేట్టు చూడాలని ఆయన విజ్ఞప్తిచేశారు

ఈసంక్షేమ పథకాలపై నెర్పించేమొత్తం అన్నివర్గాలకు సమానంగా అర్థ చేయాలనీ ఆయన సూచించారు

ఈ కార్పొరేషన అధ్యక్షుడు శ్రీ వాలీం తమ స్వాగతోపన్యాసంలో వెనుకబడిన దళితజాతుల సంక్షేమానికి కార్పొరేషను స్థాపించడంలో రాష్ట్ర పభుత్వం పథమంగా ముందంజ వేసిందన్నారు

బలహీనవర్గాలకు ఆర్థిక స్వోన్నతి కల్పించే లక్ష్యంతో ఈ కార్పొరేషను స్థాపించామని ఆయన చెప్పారు.

వెనుకబడిన వర్గాల కార్పొరేషన్ వ్యవసాయ పభుత్పాదన పారిశ్రామిక రంగాలలో 2½ పథకాల రూపొందించిందని ఇందులో 16 పథకాలు లఘు పరిశ్రమలకు చెందినవని ఆయన చెప్పారు.

సంక్షేమపథకాల అమలుకు బ్యాంకులు ఇతోధికంగా సహాయం చేయాలని భారత పభుత్వ బాంకింగుశాఖ రాష్ట్రంలో ఈ పథకాల సహాయానికిబ్యాంకులకు ఒక లక్ష్యాన్ని ఏర్పరిచాలని ఆయన విజ్ఞప్తి చేశారు

హైదరాబాదుజిల్లా కలెక్టర్ శ్రీ మూర్తి, జిల్లాలో తాము చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ఇంటివగిరాలలో అన్నివర్గాలలో రకాలైన సహకార సంఘాల స్థాయిలో సమతుల్య నవంబరు నెలాఖరులోగా పూర్తి అవగలదని, ఇప్పటివరకు రిక్షాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పకటించారు.

స్టేటుబ్యాంకు కోఆర్డినేటర్ శ్రీ కాండిల్య, కెనరాబ్యాంకు పాంతీయ అధికారి శ్రీ పకాశ ఈ పథకాల అమలుకు తమ బ్యాంకుల తప్పక సహాయం చేయగలవని భరోసా నిచ్చారు

కార్పొరేషన్ మేనేజింగు డైరక్టరు శ్రీ తంగసాన్ వందనసమర్పణ చేశారు

ఇండియాతో మళ్ళీ యుద్ధం పాక్ నాయకుల బెదరింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (పి.టి.ఐ)

భారత దేశంతో మరో సాయుధ సంఘర్షణ జరిగే అవకాశం లేకపోలేదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఆ దేశ ప్రజలకుచెప్పగా 1971 పోరాటంలో సైనిక నష్టాలను తిరిగి చేసుకున్నట్లు పదాని భుట్టో చెప్పారు

1965లో భారతదేశంతో పాకిస్తాన్ యుద్ధ సంస్మరణదినోత్సవం సందర్భంగా సందేశాలిస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఫజల్ ఇలాహి చౌదరి పదాని జుల్ఫికర్ అలీ భుట్టో అలా చెప్పారు.

దేశ పాదేశిక సమగ్రతను స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలు దీక్షతో నిత్యంగా పాకిస్తాన్ యీ సంస్మరణ దినోత్సవం జరుపుతున్నట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించినది ఈ సందర్భంగా దేశవ్యాపంగా ప్రత్యేక ప్రార్థనలు కూడా జరుగుతున్నాయి

పొరుగు దేశాలన్నిటితోను సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని పాకిస్తాన్ పయత్నిస్తున్నప్పటికి మరో సాయుధ సంఘర్షణ తలెత్తే అవకాశం లేకపోలేదని ఫజల్ ఇలాహి చౌదరి అన్నారు ఎట్టి బెదరింపులనైనా ఎదుర్కొని, తిప్పికొట్టగల స్థితిలో పాక్ సైన్యాలు ఉన్నాయనిఆయన అన్నారు.

లాల్ బహదూర్ కాలేజి

(ఒ జి ఏ, హైదరాబాదులో స్థాపించబడింది)

వరంగల్-506007

దిగువ తెల్పిన ఉద్యోగాలకు అర్హులగు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి అభ్యర్థులు ఇంగ్లీషు మరియు తెలుగులో బోధించగల్గి వుండాలి

ఇంగ్లీషు కామర్స్ మరియు ఎకనామిక్స్‌లో అసిస్టెంట్ లెక్చరరు

ఇంగ్లీషు కామర్స్ విభాగాలు, కెమిస్ట్రీ, లెక్కలు, పబ్లిక్, అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, మరియు ఎకనామిక్స్‌లో జూనియర్

విజ్ఞప్తి

సూపర్‌బజార్, హైదరాబాదు

ఇప్పు చేసుకొన్నట్టి వస్తువుల అమ్మకం

ప్యాంట్లు మరియు చీరలకు ఉపయోగించే ఇప్పు చేయబడిన గుడ్డ పరిమిత మైన క్వాంటిటీలో మా వద్ద గలదు. ఈ గుడ్డను మా సభ్యులు మరియు జాన్-మెంబర్లకు విక్రయించుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఈ గుడ్డను సభ్యులకు పంపిణీ చేయుటకు విడి కొందరు ఏర్పాటు చేయబడినది. అమ్మకం సూపర్ బజార్, నాంపల్లి, సెవెన్ రోడ్‌లో 9.9.74వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమగును.

ఇప్పు చేయబడిన ఇట్టి గుడ్డ తరచూ మాకు లభించవచ్చు. ప్రజలందరూ సభ్యులుగా చేరి సూపర్ బజార్‌కు తమ సహకారాన్ని అందించవలసినదిగా దిగువ సంతకం చేసిన వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సం/- ఎస్ విజయరంగం
ప్రెసిడెంట్

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(రామగుండం డివిజన్, గోదావరిఖని)

సివిల్ ఇంజనీరింగ్ శాఖ

1.01 టెండర్ ప్రకటన నెం. ఆర్.జి.పి/సిఇ/13-74

చిరునామా: 'FERTRAM'
పోస్ట్: గోదావరి ఖని
జిల్లా: కరీంనగర్ (ఆం.ప్ర)
తేది: 28-8-74

1.02 గోదావరి ఖనిలోగల ఫెర్టిలైజర్ ప్రాజెక్టువారి దిగువ తెల్పిన పనులకు సి.పి.డబ్ల్యు.డి. రాష్ట్ర పి.డబ్ల్యు.డి. ఎంఇఎస్ రెజిస్ట్రేషన్ మరియు భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థలో సరైన తరగతిలోని కంట్రాక్టర్లనుండి సీలుచేయబడిన ఐదు మరియు టెండరు ఆహ్వానింపబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	మామూలు పని విలువ రులలో	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	దరావతు పైకం డిపాజిట్ రులలో	పూర్తి చేయుటకు గడువు
1.	టౌన్‌షిప్ రోడ్డుకు పేవ్డ్ షోల్డర్ టాపింగ్ (తార్ మకదం)	4.45 లక్షలు	రు. 20/- మరియు సేల్స్‌టాక్స్	8,900/-	3 నెలలు

1.03 టెండరును నిర్ణీత ఫారంలో అందజేయాలి. ఈ ఫారాలను కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, సెంట్రల్ ఆఫీస్ గోదావరిఖని కార్యాలయములు నుండి 6.9.74 నుండి 26.9.74వ తేదీ వరకు పనిచేయు రోజులలో ఉదయం 9.30 నుండి 12.30 గంటల వరకు మరియు 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు శనివారాలలో ఉదయం 9.30 నుండి 12.30 గంటల మధ్య పని దాని తెదురుగా తెల్పిన పైకాన్ని చెల్లించి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు 27.9.74వ తేదీ 15-00 గంటలవరకు స్వీకరింపబడును మరియు అదేరోజున 15.30 గంటలకు టెండరుదారు లేదా వారి అమోదిత ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు మరియు మార్చబడవు.

1.04 అభిలాషగల టెండర్లు ఇచ్చ పనులను చేయుటలో తమ సామర్థ్యాన్ని నిరూపించే డాక్యుమెంటరీ సాక్ష్యాన్ని రూపించాలి. లేనిచో వారికి టెండరు డాక్యుమెంటు ఇవ్వబడవు.

ఎస్. చంద్రశేఖరన్
కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్ తరపున

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు

డ్రైనేజి డివిజన్

టెండరు ప్రకటన నెం. 14/డి డబ్ల్యు 4/74 తేది.....74

దిగువ తెల్పిన పనులకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరైన కంట్రాక్టర్ నుండి సీలు వేయబడిన టెండర్లు దరావతు పైకం చలానాలతో పాటుగా 20.9.74 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు ఆహ్వానింపబడుచున్నవి. దరావతు పైకంను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు లేదా మున్సిపల్ ట్రెజరీలో డిపాజిట్ చేయాలి. మరియు అవి అదే రోజున 4.30 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరవబడును.

టెండరుషెడ్యూల్ ఖరీదునుచెల్లించి పొందిన చలానాలతో పాటుగా 12.9.1974 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరింపబడును. టెండరు షెడ్యూళ్ళను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయము నుండి 16.9.1974 వ తేదీ నుండి పొందవచ్చును. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకు లేదా అంగీకరించుటకు కాంపిటెంట్ అధారిటికి హక్కు గలదు.

వరుస నెం.	వివరములు	అంచనా పైకం	దరావతు పైకం	టెండరు ఖరీదు	పూర్తి చేయుటకు గడువు
1	సికింద్రాబాద్, స్టేషన్ రోడ్ పంజాబ్ నేషనల్ హోటల్ ఎదురుగా నున్న పాత డిస్ మాంటిల్డు యూరినల్ సానే 4 సీటెడ్ అల్ పబ్లిక్ యూరినల్ నిర్మించుట	2 970/-	75/-	5.15	ఒకనెల
2	సికింద్రాబాద్ మార్కెట్ స్ట్రీట్ నుండి లోయర్ టాంక్ బండ్ వరకు పసుత రాంగ్ రోడ్ మరియు మెయిన్ సివర్ మాన్ హోల్స్‌కు ఉదేశింపబడిన అభివృద్ధి	10 600/-	260/-	5.15	ఒకనెల
3.	1974-75కు సి ఇ మరియు ఐఆర్‌డిఎకు టూల్స్ మరియు పాంట్లు కొనుగోలు	22,000/-	550/-	5 15	15 రోజులు

కె విశ్వనాథన్, బి ఇ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎలక్ట్రికల్ డివిజన్ II హైదరాబాద్ తేదీ: 28.8.1974

బహిరంగ ప్రకటన

సేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు సబ్సిడైరీ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్; ఇప్పల్‌కలాన్ వారు హైదరాబాదు తూర్పు తాలూకా ఇప్పల్ కలాన్‌లో గల సర్వే నెం. 759, 763, 766, 768 మరియు 767 మరియు సర్వే నెం 758లో భాగమును కిల్లవున్న సమారు 18 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం గల భూముల సంబంధించి శ్రీ డి. గోవిందరావు, తండ్రి పేరు గోపాలరావు; నుండి తోనుకకు ఎగ్రిమెంట్ కుదుర్చుకొనినారు.

నివ్వరకెవరైనా అక్షేపణలేమైనా వున్నయెడల వారు సంబంధించిన డాక్యుమెంట్లతో దిగువ సంతకం చేసిన వారిని ఈ పకటన ప్రచురించిన తేదీ నుండి నెలరోజులలోగా సంప్రదించవలెను లేనిచో ఈ విషయం కాయం చేయబడును. మరియు అదుపరి వచ్చిన అక్షేపణలు పరిశీలింపబడవు.

బి కృష్ణ
సెక్రటరీ
సేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
సబ్సిడైరీ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్,
ఇప్పల్‌కలన్, బి ఓ నెం. 63.
కేరాఫ్ బాంబే డిపో
డిస్ట్రిక్టు V హైదరాబాదు
హైదరాబాదు ఆం ప్ర

(R-5485)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయము
కొత్తగూడెం కాలరీస్, పోస్ట్
ఖమ్మం జిల్లా
ఆం ధ్ర ప్రదేశ్

ప్రకటన

దిగువ తెల్పిన వ్యవహారాల చర్చించుటకు గాను, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వాటాదార్ల ఎజెమ్ మూడవ వార్షిక సర్వసభ్య సమావేశం 30.9.1974వ తేదీ సోమవారం ఉదయం 11.30 గంటలకు కంపెనీ పరాన కార్యాలయ భవనము కొత్తగూడెం, కాలరీస్ పోస్ట్, ఖమ్మం జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

1. డైరెక్టర్ల నివేదిక మరియు 1974మార్చి 31వ తేదీతో అంతమయిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఎకౌంట్లపట్టికను పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు.

2. (i) కంపెనీల 1956వ చట్టం, సెక్షన్ 268 మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ 98వ ఆర్టికల్ ప్రకారం, రిటైరవుతున్న శ్రీ డి స్వామిదాస్ రెడ్డ స్థానే డైరక్టరును నియమించుటకు మరియు తిరిగి నియామకానికి అర్హతను పరిశీలించుటకు.

(ii) కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 268 మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ 98వ ఆర్టికల్ ప్రకారము, రిటైరవుతున్న శ్రీ విపిన్ సక్సేనా ఐఎఎస్ సానే డైరక్టరును నియమించుటకు మరియు వీరు తిరిగి నియామకమునకు అర్హులు.

(iii) (i) కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ 98వ ఆర్టికల్ ప్రకారం రిటైరవుతున్న శ్రీ టి. ఎన్. రామన్, ఐఎఎస్, సానే డైరక్టరును నియమించుటకు మరియు నియామకాన్ని తిరిగివరిశీలించుటకు.

ప్రత్యేక వ్యాపారము

3. దిగువ తీర్మానాన్ని మార్పుతో లేదా మార్పులేకుండా ఆమోదించుటకు

"1974 మే 25 తేదీ నుండి 1974 సెప్టెంబరు 25 తేదీవరకు తదుపరి గడువుకు కంపెనీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టరుగా తిరిగి నియామకానికి గుర్రం పుమిత్రం చర్మన్ చేతులతో సమావేశంలో వుంచబడిన పద్ధతిలో వున్నది ఒప్పంద నిబంధనల పై కంపెనీ మేనేజింగ్ డైరక్టరుగా శ్రీ కె ఐ విద్యాసాగర్, ఐ ఏ ఎస్.కు భారత ప్రభుత్వము ఆమోదం లభించే పక్షంలో వారి వేతనాన్ని చెల్లించుటకు తీర్మానించడమైనది"

4. దిగువ తీర్మానాన్ని మార్పుతో గాని లేదా యథాతథంగాగాని ఆమోదించుట

"1974 మార్చి 16వ తేదీ నుండి రెండు సంవత్సరాలగడువుకు కంపెనీ ఆడిటర్ల మేనేజింగ్ డైరక్టరుగా శ్రీ టి. ఎస్ రామన్ ఐ ఏ ఎస్‌ను నియమించుటకు గురించు నిమిత్తం చర్మన్ చేతులతో సమావేశంలో వుంచబడిన ఒప్పంద పరిధులపై కంపెనీ ఆడిటర్ల మేనేజింగ్ డైరక్టరుగా శ్రీ టి ఎస్ రామన్, ఐ ఏ ఎస్‌కు భారత ప్రభుత్వము ఆమోదం లభించే పక్షంలో వారి వేతనాన్ని చెల్లించుటకు తీర్మానించడమైనది"

గమనిక:- 1. హాజరు కూడా చేయుటకు అర్హుడగు సభ్యుడు తనకు మారుగా హాజరు కూడా చేయుటకు ప్రాక్సీని నియమించుకొనవచ్చును. అట్టి ప్రాక్సీ సభ్యుడు వుండనవసరంలేదు.

2. పై ప్రత్యేక వ్యాపారానికి సంబంధించి కంపెనీల 1956లోని చట్టం సెక్షన్ 173 ప్రకారం నిర్ణయాత్మకమైన పత్రికను వాటాదారుకు పంపబడిన నోటీసుతో జతచేయబడినది.

లోపు బాగా ఆజ్ఞ ప్రకారం
ఎ సాంబశివరావు
కంపెనీ సెక్రటరీ

కేంద్రనాయకుల ఆదేశంపై బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీసమావేశం వాయిదా

పాట్నా, సెప్టెంబర్ 6 (పిటిఐ)

నేడుజరుగవలసిన బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం కాంగ్రెస్ పరానాధ్యక్షురాలు శ్రీ దేవరాజ్ అర్సు ఆదేశానుసారం వాయిదాపడింది.

లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని తరువాత తేదీ నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తూ లెజిస్లేచర్ పార్టీ పరాన కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ రూకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మకు గతరాత్రి టెలిగ్రామ్ పంపారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి దారితీసిన పరిస్థితులేమిటో మీకుతెలుసు. చర్చించవలసిన ముఖ్య సమస్యలు అనేకం ఉన్నప్పటికీ పార్టీనాయకుడు పెక్కు నెలలనుండి సమావేశం ఏర్పాటు చేయలేదన్న విషయంకూడా మీకుతెలుసు. రాష్ట్రంలో పరిపాలన అధోగతికి దిగజారింది. వరదలు, అనావృష్టిలో తోడు జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ఎదుర్కోవడంలో పార్టీనాయకుడు పూర్తిగా విఫలమయ్యారు అని శ్రీ రూకా తమ టెలిగ్రామ్‌లో చెప్పారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఒకవర్గం వారు ఈరోజు జరుపదలచిన పార్టీ సమావేశాన్ని నిర్బంధించవద్దని పదేళ్ళ కాంగ్రెస్ కమిటీని, లెజిస్లేచర్ పార్టీనిఆదేశించవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దేవరాజ్ అర్సు కోరినట్లు కేంద్ర సమాచార శాఖ శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ టెలిఫోన్‌ద్వారా పిటిఐ వారాన్ సంస్థకు తెలియచేశారు.

రాష్ట్రపరిపాలనను మెరుగుపరచడానికి బీహార్ కాంగ్రెస్ వాదులు సమిష్టిగా కృషి చేయాలనికూడా ప్రధాని సలహా చెప్పారని శ్రీ ప్రసాద్ తెలిపారు.

ఈనెల 8వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న వారిని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిన్న ఖండించారు.

చర్చలకు సిద్ధమని పైలెట్ల గిల్డ్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 6 (పిటిఐ)

ఎయిర్ ఇండియా పైలెట్ల సమ్మెవల్ల ఏర్పడ్డ పతిష్టంభనను తొలగించి విమాన సర్వీసులను తిరిగి మామూలుగానిర్వహించడానికి నీలు కల్పించే నిమిత్తం, ఎయిర్ ఇండియా అధికారులేనాతోనేనా చర్చలు జరపడానికి సిద్ధమని నిన్న ఇక్కడ జరిగిన భారతీయ పైలట్ గిల్డ్ సర్వసభ్య సమావేశం పకటించినది.

సమ్మెను నిరవధికంగా కొనసాగించడానికి దృఢ నిశ్చయాన్ని కూడా గిల్డ్ పునరుద్ఘాటించనది. గిల్డ్ నాయకులకు ఇచ్చిన బార్జాషీటును ఉపసంహరించుకోవలసి, అది జరిగేవరకు పరిష్కారం సాధ్యంకాదని సమావేశం ప్రకటించినది.

వినిల్లోరా పారిశ్రామిక సంస్థ సిబ్బందికి వేతనాలు హెచ్చింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 6

నాచారంలోని వినిల్లోరా పారిశ్రామిక సంస్థ సిబ్బందికి, యాజమాన్యానికి మధ్య వేతనాలకు సంబంధించి ఒక ఒప్పందం కుదిరినట్టు సిబ్బందిసంఘం ఒక పకటనలో తెలియచేసినది.

ఈ ఒప్పందాన్ననుసరించి సిబ్బందికి గతఏప్రిల్ నుండి 25 రూపాయలతోప్పున హెచ్చింపు వేతనాన్ని ఇస్తారు.

వచ్చేజనవరినుండి మరో 15 రూపాయలను పెంచడానికికూడా యాజమాన్యం అంగీకరించినది.

బియ్యం ధర పెరుగుదల నిరోధానికి కృషి

నగర కాంగ్రెస్ అధ్యక్షునికి వర్తకుల సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 6

నగర కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఎస్ ఆర్ వెంకటేశంను, దాన్యం చిల్లర వర్తకులు, కిరాణా వర్తకుల నగర సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం అభినందిస్తూ, అభ్యుదయ భావాలు గల శ్రీ వెంకటేశం నగరంలోని బియ్యం పంట సమస్యలను అర్థం చేసుకొని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అత్యంత కీలకమైన సమస్యల ఉత్పన్నమైన తరుణంలో శ్రీ వెంకటేశం ఈ పదవీ బాధ్యతలను చేపట్టారని పక్కుంటి నన్నిధని అయన అధిగమించి నగర పజలకు గణనీయమైన సేవ చేయగలుగుతారని తాను ఆశిస్తున్నానని శ్రీ జగన్నాథం అన్నారు.

దాన్యం, నియంత్రణ, అధారోగ్యం, విద్య ఈ సమస్యలు ఉదనే ఉన్నాయి కాని నేడు ధరల పెరుగుదల తక్షణ సమస్యగా తయారైందని శ్రీ జగన్నాథం అన్నారు. బియ్యం ధర విపరీతంగా పెరిగిపోయినందువల్ల పేద పజలు బతుకు దుర్భరంగా తయారయింది.

ఆహార దాన్యాల ధరల పెరుగుదలను అరికట్టడానికి తగు చర్యలు గైకొనాలని శ్రీ జగన్నాథం నగర కాంగ్రెస్ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు.

మైత్రీసభలో ఫిర్యాదుల వల్లింపు

లండన్, సెప్టెంబర్ 6 (పిటిఐ)

భారతీయ కార్మికుల సంఘం భారత స్వాతంత్ర్య దినం ఉత్సవాలలో భాగంగా మొన్న ఏర్పాటు చేసిన ఒక విందులో బ్రిటిష్ వలస వ్యవహారాల శాఖ మంత్రి అబ్దుల్ హార్‌ను సంఘ అధ్యక్షుడు శ్రీ అజిత్‌సింగ్‌రాయ్ పధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్ పదా ఇతరులలో పేలాడి ఒక వంక భారత బ్రిటిష్ మైత్రి వల్లలన్న నినాదాలతోపాటు మరో వంక భారతీయుల అగచాట్లు గురించిన ఫిర్యాదులు కూడా వినిపించాయి. ఉద్యోగ నాయకులు ఉద్యోగాలివ్వడంలో భారతీయులకు అడుగుతున్న అన్యాయాలు, పిల్లలకు విద్యావకాశాల విషయంలోకల అవకతవకలు, వలస వచ్చిన భారతీయులను పోలీసులు వేధించడం గురించి ఫిర్యాదుల తాలిక చదివారు. మంత్రి దక్కుతోరని సభలో నిండుగా ఉండిపోయాడు.

రేపు నిరుద్యోగులైన ఇంజనీర్ల సమావేశం

హైదరాబాదు, సెప్టెంబర్ 6

నిరుద్యోగులయిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల సమస్యలను చర్చించడానికి రేపటేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఇంజనీరింగ్ కాలేజి రెండవ నెంబరు హాస్టలులో సమావేశం జరుగుతుంది. ముఖ్యమంత్రి సమర్పించదలచిన మెమొరాండంను ఈ సమావేశంలో రూపొందిస్తారు.

నిరుద్యోగులయిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లందరు ఈ సమావేశంలో పాల్గొనాలని కన్వీనర్లు వి. జనార్దన్‌రెడ్డి, వి. గోవిందరాజులు విజ్ఞప్తి చేశారు.

ఆరుగురు బ్యాంకు ఉద్యోగుల అరెస్టు

అహమదాబాద్, సెప్టెంబర్ 6 (పిటిఐ)

అహమదాబాద్‌లోని సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రెండు లక్షల 14 వేల రూపాయల మేరకు రెండు చెక్కులను అక్రమంగా మార్చుకున్న సంఘటనలో బ్యాంకు ఉద్యోగులు ఆరుగురిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

వారిలో నలుగురు బ్యాంకుయేతర ఉద్యోగులే. ఒక మహిళకూడా ఉన్నారు. ఆమె తొమ్మిది నెలల సర్వీసులో మొదటిసారిగా డబ్బు ఇచ్చే కౌంటరులో పని ప్రారంభించిన శోభనే దొంగ చెక్కుల మార్పిడి జరిగినది.

9న డాక్టర్ కె.ఎల్.రావు ఇబ్రాహింపట్నం రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 6

మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కె ఎల్ రావు ఈనెల 9వ తేదీనఇబ్రాహింపట్నంలో భూదానయజ్ఞోద్యమంలో భూములపట్టాలను భూమిలేని రైతులకు పదానం చేస్తారు.

